సమస్య పరిష్కారానికి చర్యలు

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ .. దుర్గానగర్, అంబేద్కర్‌నగర్ వాసుల వినతి మేరకు మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

గోల్నాక, మే 21: అంబర్‌పేట, మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణం జాప్యం వల్ల గత రెండేండ్లుగా ప్రతి రోజూ నరకం అనుభవిస్తున్నామని.. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానిక దుర్గానగర్, అంబేద్కర్ నగర్ వాసులు కోరారు. మూసారాంబాగ్ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతున్నందున ఈ మార్గాన్ని ఒక వైపు మూసివేస్తూ ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో వాహనదారులతో పాటు స్థానిక వాసులు పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లడంతో బుధవారం ఆయన సమస్యను స్వయంగా పరిశీలించారు. అంబర్‌పేట్ నుంచి మూసారాంబాగ్ ఫ్లై ఓవర్ మీదుగా మలక్‌పేట వైపు వెళ్లే అన్ని వాహనాలు అలీ కేఫ్ చౌరస్తా నుంచి జిందాతిలిస్మత్, గోల్నాక న్యూ బ్రిడ్జ్ హైటెక్ ఫంక్షన్ హాల్, అప్జల్‌నగర్ వైపు మళ్లిస్తుండడంతో కేవలం 30 మీటర్ల దూరానికి 3 కిలో మీటర్లు ప్రయాణించ వలసి వస్తోందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనికితోడు స్థానిక ద్విచక్రవాహదారులకు ప్రతి రోజూ రాంగ్ రూట్‌పేరుతో ట్రాఫిక్ పోలీసులు చలానాలు విధిస్తుండడంతో ఒక్కో వాహనదారుడికి ప్రతి నెలా రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు చలానాల భారం పడుతుందని కొందరు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ ..వాటికి సంబంధించిన రశీదులను ఎమ్మెల్యేకు చూపించారు. వీరి మొరవిని స్పందించిన ఎమ్మెల్యే .. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

28న వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

కాచిగూడ, మే 21: చిన్నారుల కోసం నెల రోజుల పాటు లలిత సంగీతం, నాట్యం, చిత్రలేఖనం, తదితర అంశాలపై నిర్వహించిన కార్యక్రమాల ముగింపు వేడుకలను ఈనెల 28 సాయంత్రం 6 గంటలకు నారాయణగూడలోని బాలానంద సంఘంలో నిర్వహిస్తున్నట్లు బాలానందం సంఘం అధ్యక్షురాలు కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఇంజినీర్, బాలానందం పూర్వ సభ్యుడు అశోక్ హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. ఈ ముగింపు ఉత్సవాల్లో నగరంలోని విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలానందం కార్యదర్శి స్వర్ణ బాల పాల్గొన్నారు.

ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి కృషి

ముషీరాబాద్, మే 21: జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు, శానిటరీ జవాన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ప్రకాష్ తెలిపారు. బుధవారం రాంనగర్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో భాగ్యనగరం మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర కుమార్, ఉపాధ్యక్షుడు పీబీఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ప్రకాష్, శ్రీధర్‌కు సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులకు నిబంధనల ప్రకారం కల్పించవలసిన మౌలిక వస్తువులు కల్పించేందుకు పోరాడుతామన్నారు. న్యాయపరంగా రావాల్సిన ప్రమోషన్ల కల్పన, తమ యూనియన్‌ను బలోపితం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అశ్రఫ్, జి.లక్ష్మినారాయణ, పి.సుధాకర్ నాయకులు నర్సింగ్‌రావు, కరంవీర్‌సింగ్, రాజేందర్‌యాదవ్, ఆగస్టిన్, ఊర్మిళ, వసంత, నరేష్, రాజయ్య, బాలేష్, అనిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

మెహదీపట్నం, మే 21 : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు ఆసుపత్రిలో మంచి వాతావరణాన్ని అం దించడానికి కృషి చేస్తున్నామని గోల్కొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు అ న్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే కాయకల్ప అవార్డు సాధన కోసం ఆసుపత్రి లో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు బుధవారం సూపరింటెండెంట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాయకల్ప అవార్డును అందుకున్నామని, ఈసారి కూడా అదే విధంగా అవార్డు పొందడానికి కృషి చేస్తున్నామని డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు.

డాక్టర్లతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ పీవీ శ్రీనివాసరావు

నాంపల్లి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం , రెడ్‌హిల్స్ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే.. అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానన్నారు.
– మెహిదీపట్నం

అంబేద్కర్ వర్సిటీకి రూ.25 కోట్లు మంజూరు

వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి వెల్లడి

బంజారాహిల్స్,మే 21: డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం యూజీసీ నుంచి రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో పలురకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి అన్నారు. డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం, టెక్నికల్ ఆఫీసర్స్ స్టాఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని, విద్యార్థులకు మరింత మెరుగైన సేవలను అందించేలా సహకారం అందించాలని సూచించారు. యూజీసీ నుంచి వచ్చిన నిధుల్లో రూ.10 కోట్లతో డిజిటల్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, రూ.3కోట్ల వ్యయంతో సరికొత్త ప్రయోగశాల, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ నిర్మించనున్నామన్నారు.యూనివర్సిటీలో పనిచేసే అత్యవసర సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఇక్కడే నిర్మిస్తామని, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్యరక్షణ, సౌకర్యాలను అందించేందుకు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.విజయకృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్,ఉపాధ్యక్షుడు ఎండీ.మియాజానీ, ప్రధాన కార్యదర్శి పి.విశ్వనాథ్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

కాచిగూడ, మే 21: బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నింబోలిఅడ్డ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా బీసీ కులాల ఫెడరేషన్ల నియమ, నిబంధనలను మార్చాలని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి, అర్హులైన బీసీలకు సబ్సిడీ రుణాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులిజాల కృష్ణ, భూషణ్ భాస్కర్, డాక్టర్ ప్రశాంత్ నిమ్‌కర్, ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి..

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు కుమారస్వామి, తదితరులు

కాచిగూడ, మే 21: బీసీల భావితరాల కోసం కేంద్ర ప్రభుత్వం జనాభా గణనలో కులగణన చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి.. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ప్రధానికి కులగణన చిన్న అంశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులకు స్కిల్ ట్రైనింగ్ శిక్షణ శిబిరం

ఉప్పల్,మే 21: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్– లక్ష్–ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉద్యోగ శిక్షణా శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. శిక్షణను ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ కళాశాల, లక్ష్ –ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తో ఒప్పందం కుదుర్చుకుందని, అందులో భాగంగా స్కిల్ ట్రైనిం గ్ ఉద్యోగ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉప్పల్ కళాశాల లో డిగ్రీ చివరి సంవత్సరం పూర్తయిన విద్యార్థులే కాకుండా ఇతర ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం వారం రోజులు ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం త్వరలో డిగ్రీ చివరి సంవత్సరం,డిగ్రీ పూర్తైన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వనాథ్ కుమార్ , లక్ష్ –ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రైనర్ మంజుల పాల్గొన్నారు.

ఓయూ ఆక్సిజన్ పార్కులో వాకింగ్ సమయాన్ని పెంచండి

ఓయూ వీసీ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట, మే 21 : ఓయూ ఆక్సిజన్ పార్కులో వాకింగ్ సమయాన్ని పెంచాలని కోరుతూ దుర్గాభాయి దేశ్‌ముక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ మొలుగూం కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు కాలనీ ప్రతినిధులు గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ హరిచరణ్, రఘువీరారెడ్డి, ఆర్.రాంరెడ్డి, రవీందర్, లక్ష్మణ్ రాథోడ్, తదితరులు ఆక్సిజన్ పార్కులో ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు సమయాన్ని పెంచాలని వైస్ చాన్స్‌లర్‌ను కోరారు. దీనికి వీసీ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

గోల్నాకలో పూడికతీత పనుల పరిశీలన..

గోల్నాకలో పూడికతీత పనులు పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్

గోల్నాక, మే 21: గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న డ్రైనేజీ మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులను బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. డివిజన్‌లోని గోవింద్ నగర్, శంకర్‌నగర్, తదితర ప్రాంతాల్లోని డ్రైనేజీ పైప్‌లైన్లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూడికతీత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. డ్రైనేజీల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయరాదని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.

రాజకీయాలకు అతీతంగా 'కాచిగూడ' అభివృద్ధి

రెయిన్ వాటర్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్

కాచిగూడ, మే 21: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ అన్నారు. బుధవారం కాచిగూడ రైల్వే స్టేషన్, సమోసా పార్క్, తదితర ప్రాంతాల్లో చేపట్టిన రెయిన్ వాటర్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు రెయిన్ వాటర్ పనులను త్వరగా ముగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేశ్ యాదవ్, భీమ్రాజ్, సంతోశ్, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అహల్య బాయ్ హోల్కర్ సేవలు చిరస్మరణీయం

కాచిగూడ,మే 21: సమాజ అభివృద్ధి కోసం అహల్యబాయ్ హోల్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని రాణిరుద్రమ రెడ్డి అన్నారు. బర్కత్‌పురలోని కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ.. అహల్యాబాయ్ చేసిన పోరాటం, ఆమె చేసిన పాలనను ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్, అనంతలక్ష్మి, మనోహర్, సుభాషిని, జ్యోతి, రజినీ, నీరజ పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి

జవహర్‌నగర్, మే 21: ఓ బాలికపై నిందితుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గబ్బిలాల్‌పేట్ కేసీఆర్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ గబ్బిలాల్‌పేట్ కేసీఆర్‌నగర్‌లో అమ్మమ్మ వద్ద బాలిక ఉంటుంది. కర్నూలు జిల్లాకు చెందిన గుడిపాటి రాజు (35) ఆటో నడుపుతూ భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి అదేకాలనీలో జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఇంట్లో కుటుంబసభ్యు లు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని ఒంటరిగా ఇంట్లో ఉన్న బాలిక(14) వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి లైంగిదాడికి పాల్పడ్డారు. దీంతో బాలిక ఏడ్చుచుకుంటూ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపింది. బాలిక కుటుంబసభ్యులు బుధవారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసున మోదు చేసిన పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

రామంతాపూర్,మే 21: డివిజన్ పరిధి వివేక్‌నగర్, శాంతినగర్, ఇంద్రానగర్‌లో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అన్నారు.బుధవారం డివిజన్‌లో కోటి రూ.1.40 లక్షలతో బాక్స్ డ్రైన్, సీసీరోడ్లను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ ఆంజనేయులు, ఈఈ హరిలాల్, డీఈ నాగమణి, ఏఈ శ్వేతాశ్రీ, డీఈ చందన, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, పాల్గొన్నారు.

అంబర్‌పేటలో భారీ వర్షం..

బుధవారం మధ్యాహ్నం అంబర్‌పేటలో వాన దంచికొట్టింది. గంట పాటు వాన జోరుగా పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా ముసారాంబాగ్ బ్రిడ్జిపై వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు, సిబ్బంది స్పందించి వరద నీరు సాఫీగా చేరేలా చర్యలు తీసుకున్నారు. – అంబర్‌పేట, మే 21

హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు

నిందితుడు రాములు

ఘట్‌కేసర్, మే 21: మహిళలను చెట్ల పొదల్లోకి తీసుకు వెళ్లి లైంగిదాడి, హత్య చేసిన నిందితునికి మేడ్చల్ అడిషనల్ జిల్లా జడ్జి జీవిత ఖైదుతో పాటు జరిమానా విధించారు. ఘట్ కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం...2021 జనవరి 4న ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంకుషాపూర్ గ్రామ శివారులోని రైల్వేట్రాక్ వద్ద ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోని ముండ్లపొదల్లో గుర్తుతెలియని మృతదేహం ఉన్న ట్లు సమాచారం అందుకున్న పోలీసు లు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పంచనామా జరిపిన అనంతరం పోస్టుమార్టం తరలించారు. గుర్తు తెలియని మహిళ నగరానికి చెందిన కూర వెంకటమ్మని తెలుసుకున్న పోలీసులు ఆ దిశలో విచారణ జరపగా సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మైనంపల్లి రాములు అలియాస్ బొట్టు రాములు(47) లైంగిదాడి చేసి హత్య చేయడంతో పాటు ముఖాన్ని గుర్తుపట్టకుండా కాల్చినట్లు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు పూర్తి ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా బుధవారం జిల్లా అడిషనల్ జడ్జి పూర్వ పరాలు పరిశీలించి నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదు, రూ.8వేల జరిమానా విధించారు.

విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మార్పు

మెహదీపట్నం, మే 21 : ఆసిఫ్ నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులకు సంబంధించిన ఫోన్ నంబర్లు మారాయి. ఈ నంబర్లు బుధవారం నుంచి ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాయి.

మెహిదీపట్నం డివిజన్ అధికారుల నంబర్లు

సుధీర్	డీఈ	8712469969
బిక్కు నాయక్	ఏడీ	8712469971
యూసఫ్‌బాబా	ఏఈ (మెహదీపట్నం)	8712469972
శంకర్ నాయక్	ఏఈ (సూర్య నగర్)	8712469991
ఫ్యూజ్ ఆఫ్ కాల్	రేతిబౌలి	– 8712469997
ఫ్యూజ్ ఆఫ్ కాల్	మెహిదీపట్నం	– 8712469993
ఫ్యూజ్ ఆఫ్ కాల్	సూర్యానగర్	– 8712469998

గోల్కొండ సబ్ డివిజన్ నంబర్స్

మాధవరావు	ఏడీ (గోల్కొండ)	– 8712469973
శ్రీనివాస్	ఏఈ (గోల్కొండ)	– 8712469976
సాంబశివరావు	ఏఈ (లంగర్ హౌస్)	– 8712469979
ఎండీ జఫర్	ఏఈ (షేక్‌పేట్)	– 8712469978
ఫ్యూజ్ ఆఫ్ కాల్	గోల్కొండ	– 8712470015
ఫ్యూజ్ ఆఫ్ ఫీల్డ్		– 8712470016
ఫ్యూజ్ ఆఫ్ కాల్	లంగర్ హౌస్	– 8712470013
ఫ్యూజ్ ఆఫ్ కాల్	లంగర్ హౌస్ ఫీల్డ్	– 8712470014
ఫ్యూజ్ ఆఫ్ కాల్	షేక్‌పేట్	– 8712470017
ఫ్యూజ్ ఆఫ్ కాల్	షేక్‌పేటఫీల్డ్	– 871270018

సీబీడీ సబ్ డివిజన్ కాంటాక్ట్ నంబర్స్

సాయి మోహన్	ఏడీ సీబీడీ	– 8712469984
ఎండీ రఫీ	ఏఈ షిఫ్ట్ –1	– 8712469985
కిషోర్	ఏఈ షిఫ్ట్ –2	–8712469986
నాగచైతన్య	ఏఈ షిఫ్ట్ –3	– 8712469987
కృష్ణ తేజ	ఏఈ షిఫ్ట్ –4	– 8712469989
రాహుల్	ఏఈ షిఫ్ట్ – 5	– 8712469990

అలరించిన సినీ సంగీత విభావరి

కస్తూరి స్వరగాన మంజరి, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన సంగీత విభావరి సంగీత ప్రియులను విశేషంగా అలరించింది. అనంతరం జరిగిన సభలో కస్తూరి స్వరగాన మంజరి వ్యవస్థాపకురాలు రాధ కస్తూరిని ఔత్సాహిక గాయనీ గాయకులను వెలికితీసి ప్రోత్సహిస్తున్నందుకు ఆహూతులు మనోహర్, రాజ్యలక్ష్మి, జయ, రుక్మిణి తదితరులు సత్కరించారు.
– తెలుగు యూనివర్సిటీ, మే 22

సెంట్రింగ్ మేస్త్రీ అదృశ్యం

సత్యానంద్ (ఫైల్)

మల్కాజి గిరి, మే 21: సెంట్రింగ్ మేస్త్రీ అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కొండలు కథనం ప్రకారం.. మౌలాలి ఆర్టీసీ కాలనీకి చెందిన సత్యానంద్ (47) సెంట్రింగ్ పని చేస్తుంటాడు. ఈనెల 20న పని ముగించుకొని మరో ఇద్దరుతో కలిసి బైక్‌పై వస్తు జడ్పీఎస్ చౌరస్తాలో సిగ్నల్ వద్ద ఆగారు. బంధువు హేమరాజ్ సత్యానంద్‌ను ఇక్కడే ఉండమని మరొకరిని ఇంటి వద్ద దించి వస్తానని వెళ్ళాడు. హేమరాజ్ తిరిగి బైక్‌పై జెడ్ టీఎస్ చౌరస్తాకు వచ్చి సత్యానంద్ కోసం వెతికాడు. రాత్రికి ఇంటికి రాలేదు. దీంతో ఆయన స్నేహితులు అంతటా వెతికినా ఆచూకీ దొరకలేదు. బంధువు హేమరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రవీంద్రభారతిలో భాగ్యరెడ్డి వర్మ జయంతి

హిమాయత్‌నగర్ ,మే 21: ప్రముఖ సంఘ సంస్కర్త, దళిత జాతి విద్యావికాసం కోసం కృషి చేసిన మాదరి భాగ్యరెడ్డి 137వ జయంతి వేడుకలను నేడు(గురువారం) రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తుందని ఆది– హిందూ సోషల్ సర్వీస్ లీగ్ అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ అమోలక్ శాస్త్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా ఉద్యమ నేత భాగ్యరెడ్డి వర్మ జీవితమంతా దళితుల అభ్యున్నతికి కృషి చేశారని, జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారన్నారు. ప్రముఖ రచయిత డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్‌కు భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు.